నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**కలాం-100**

హైదరాబాద్ స్టార్టప్ కంపెనీ 'స్కైరూట్ ఏరోస్పేస్' విక్రమ్-1 రాకెట్ ప్రయోగానికి సిద్ధం చేసిన 'కలాం-100' ఇంజిన్‌ను ఏప్రిల్ 7న విజయవంతంగా పరీక్షించింది. ఈ ప్రయోగంలో అధునాతన నాజిల్‌తో కలాం-100 ఇంజిన్ 102 సెకన్లు మండించింది. విక్రమ్-1 రాకెట్ ప్రయోగం మూడో స్టేజీని కలాం-100 ఇంజిన్‌తో చేపట్టనున్నారు. ఆపరేటింగ్ ఏరియాలో గరిష్ఠంగా 100 కిలో న్యూటన్ల పీడనాన్ని (శూన్యంలో) ఉత్పత్తి చేసింది.

nipuna
Every Wednesday Free Supplement
30 ఏప్రిల్ 2025
పేజీలు 8

# మెగా ప్రాజెక్టులకు ఎన్ని రోజుల్లో అనుమతులు లభిస్తాయి?

**గతవారం తరువాయి..**

**పారిశ్రామిక రంగం**

+ తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక రంగం స్థూల రాష్ట్ర విలువ జోడింపులో 2024-25కు ముందస్తు అంచనాల ప్రకారం రూ. 2,77,270 కోట్లు. ఇది రాష్ట్ర జీఎస్‌వీఏ 18.7 శాతం వాటా కలిగి ఉంది.
+ ప్రస్తుత ధరల వద్ద పారిశ్రామిక రంగ ఉప రంగాల సహకారం కింది విధంగా ఉంది.

**ఎంఎస్ఎంఈ లక్ష్యం**

+ రాష్ట్ర జీఎస్‌డీపీకి ఎంఎస్ఎంఈల సహకారాన్ని 10 శాతం పెంచడం.
+ ఎంఎస్ఎంఈల రిజిస్ట్రేషన్లలో 15 శాతం వార్షిక వృద్ధిని సాధించడం.
+ దిగుమతి ప్రత్యామ్నాయాన్ని నొక్కి చెప్పే ఎగుమతికి సిద్ధంగా ఉన్న ఎంఎస్ఎంఈ పర్యావరణ వ్యవస్థను నిర్మించడం

**ఎంఎస్ఎంఈ పాలసీ ప్రాధాన్యం**

| | |
|---|---|
| తయారీ రంగం- | రూ. 1,31,982 కోట్లు (వాటా 47.60 శాతం) |
| నిర్మాణ రంగం- | రూ. 80,613 కోట్లు (వాటా 29.07 శాతం) |
| మైనింగ్, క్వారీ రంగం- | రూ. 34,189 కోట్లు (వాటా 12.33 శాతం) |
| విద్యుత్, ఇతర ఉపకరణాలు- | రూ. 30,486 కోట్లు (వాటా 11 శాతం) |

+ రాష్ట్రంలో 2024-25 సంవత్సరం ప్రస్తుత ధరల వద్ద పారిశ్రామిక రంగం వృద్ధి రేటు 2023-24తో పోలిస్తే 6.88 శాతం వృద్ధి రేటు పెరిగింది.

**ఉప రంగాల్లో వృద్ధి రేటు**

+ నిర్మాణ రంగం- 11.97 శాతం
+ తయారీ రంగం- 5.18 శాతం
+ విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర ఉపకరణాలు- 7.34 శాతం
+ మైనింగ్, క్వారీయింగ్- 1.95 శాతం

**ఉద్యోగ కల్పనకు తోడ్పాటు**

+ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) 2023-24 ప్రకారం రాష్ట్రంలోని మొత్తం కార్మికుల్లో 22.75 శాతం మంది పారిశ్రామిక రంగంలో పని చేస్తున్నారు.
+ ఉప రంగాల తయారీ రంగంలో ఉపాధి పొందుతున్న వారి వాటా 56.40 శాతం ఉండగా, నిర్మాణ రంగంలో ఉపాధి పొందుతున్న వారి వాటా 41.10 శాతం, మైనింగ్, క్వారీ రంగ 1.01 శాతం, విద్యుత్ 1.49 శాతం
+ జాతీయ స్థాయిలో తయారీ రంగంలో ఉపాధి పొందుతున్న వారి వాటా 47.30 శాతం. నిర్మాణ రంగంలో ఉపాధి పొందుతున్న వారి వాటా 49.52 శాతం. మైనింగ్, క్వారీ రంగం 0.95 శాతం, విద్యుత్ 2.23 శాతం.
+ రాష్ట్రంలో తయారీ రంగంలో స్థూల రాష్ట్ర విలువల జోడింపు (జీఎస్‌వీఏ) 47.60 శాతం. ఉపాధి 56.40 శాతం కలిగి ఉండగా, నిర్మాణ రంగంలో జీఎస్‌వీఏ 29.07 శాతం. ఉపాధి 41.10 శాతం కలిగి ఉండి రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని గణనీయమైన సహకారాన్ని అందిస్తుంది.
+ తెలంగాణ రాష్ట్ర పట్టణ, గ్రామీణ (2023-24) పారిశ్రామిక ఉపరంగాల్లో శ్రామిక శక్తి పంపిణీ (15 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసు గల వారు)

+ ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ ప్రాంతంలో 10 పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని రాష్ట్రం యోచిస్తుంది. వీటిలో 5 పార్కులు ఎంఎంసీ లకు ప్రత్యేకంగా కేటాయించారు.
+ ఈ పాలసీలో మహిళలకు 10 శాతం, ఎస్సీ వ్యవస్థాపకులకు 15.44 శాతం, ఎస్టీ వ్యవస్థాపకులకు 9.34 శాతం ప్లాట్లను రిజర్వ్ చేశారు.
+ ఎస్సీ, ఎస్టీ వ్యవస్థాపకులు రూ. 50 లక్షల గరిష్ఠ పరిమితితో 50 శాతం వరకు భూమి ధర రిబేటుల నుంచి ప్రయోజనం పొందుతారు.
+ ప్రత్యేకంగా మహిళా వ్యవస్థాపకులకు ముఖ్యం. స్వయం సహాయక బృందాల నుంచి వచ్చిన వారికి మద్దతు ఇవ్వడానికి రూపొందించిన ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రైవేట్ ప్లాట్ ఫ్యాక్టరీ సముదాయాలను ఎంఎస్ఎంఈలుగా మారడానికి సహాయపడుతుంది.
+ ఎస్సీ, ఎస్టీ వ్యవస్థాపకులను రూ కోటి వరకు మూలధన సబ్సిడీలు అందిస్తుంది. ఇతర వ్యవస్థాపకులకు రూ. 30 లక్షల వరకు సబ్సిడీలు పొందవచ్చు. అదనంగా మహిళా వ్యాపారవేత్తలకు రూ. 20 లక్షల వరకు ఆర్థిక సహాయంతో ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తుంది.
+ ఎంఎస్ఎంఈ పాలసీ 2024 ప్రకారం ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహాయం కోసం రూ. రూ 100 కోట్ల నిధిని ప్రవేశ పెట్టడం ద్వారా సాంకేతికతను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది.
+ ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ. 3 లక్షల వరకు, ఇతరులకు రూ. 2 లక్షల వరకు ఐపీఆర్ రిజిస్ట్రేషన్ (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్) కోసం 100 శాతం రీయింబర్స్‌మెంట్‌లను అందిస్తుంది.

| ప్రాంతం | మైనింగ్ | తయారీ | విద్యుత్, ఇతర ఉపకరణాలు | నిర్మాణం |
|---|---|---|---|---|
| గ్రామీణం | 0.20 శాతం | 55.65 శాతం | 0.56 శాతం | 43.59 శాతం |
| పట్టణం | 2.10 శాతం | 57.41 శాతం | 2.7 శాతం | 37.78 శాతం |

+ రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో మహిళా కార్మికుల వాటా 23.06 శాతం ఉండగా, పురుష కార్మికుల వాటా 22.55 శాతం, అంటే మహిళా కార్మికుల వాటా ఎక్కువగా ఉంది.
+ 2023-24లో రాష్ట్ర పారిశ్రామిక ఉపరంగాల్లో మహిళ, పురుషుల పనిచేసే పంపిణీ వాటా కింది విధంగా ఉంది.

+ ఎంఎస్ఎంఈ పాలసీ 2024 విధానంలో టీజీ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో ఎంఎస్ఎంఈల నిర్దిష్టమైన కోర్సుల ద్వారా నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.
+ ఎంఎస్ఎంఈ క్లస్టర్లలో 10 సాధారణ సౌకర్యాల కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ క్లస్టర్లలోని గిడ్డంగులకు 100 శాతం స్టాంప్

| | మైనింగ్, క్వారీ | తయారీ | విద్యుత్, ఇతర ఉపకరణాలు | నిర్మాణం |
|---|---|---|---|---|
| పురుషులు | 1.64 శాతం | 43.10 శాతం | 2.39 శాతం | 52.87 శాతం |
| మహిళలు | 0.00 శాతం | 77.32 శాతం | 0.00 శాతం | 22.68 శాతం |

తెలంగాణ ఎంఎస్ఎంఈ- 2024 విధానం

సుంకం రీయింబర్స్‌మెంట్ లభిస్తుంది.

టీజీ ఐ పాస్ (తెలంగాణ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం)

+ టీజీ ఐ పాస్ ద్వారా మెగా ప్రాజెక్టులకు (రూ. 200 కోట్లకు పైగా పెట్టుబడి లేదా వెయ్యి మందికి పైగా ఉపాధి) 15 రోజుల్లో అనుమతులు లభిస్తాయి.
+ టీజీ ఐ పాస్ ద్వారా 2025, ఫిబ్రవరి 28 నాటికి తయారీ రంగంలో పరిశ్రమల పరిమాణం ఆధారంగా అనుమతులు పొందిన పరిశ్రమలు, పెట్టుబడి ఉపాధి వివరాలు



| పరిశ్రమ రకం | అనుమతులు పొందిన పరిశ్రమలు | పెట్టుబడి | ఉపాధి |
|---|---|---|---|
| సూక్ష్మ | 67.23 శాతం | 1.70 శాతం | 24.97 శాతం |
| చిన్నతరహా | 26.26 శాతం | 12.06 శాతం | 27.74 శాతం |
| మధ్య తరహా | 2.95 శాతం | 11.28 శాతం | 12.25 శాతం |
| పెద్ద పరిశ్రమలు | 2.60 శాతం | 22.41 శాతం | 12.05 శాతం |
| మెగా పరిశ్రమలు | 0.96 శాతం | 52.55 శాతం | 22.99 శాతం |

**టీజీ ఐ పాస్ కింద స్థాపించిన పరిశ్రమలు అత్యధిక, అత్యల్ప జిల్లాలు**

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1) మేడ్చల్ మల్కాజిగిరి- 5062 | 1) హైదరాబాద్- 50 |
| 2) సంగారెడ్డి- 2081 | 2) ములుగు- 93 |
| 3) రంగారెడ్డి- 1783 | 3) నారాయణ పేట- 102 |

**టీజీ ఐ పాస్ ద్వారా పెట్టుబడి అత్యధికం, అత్యల్ప జిల్లాలు (రూ. కోట్లలో)**

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1) రంగారెడ్డి- 25,602 | 1) ములుగు- 37 |
| 2) సంగారెడ్డి- 21,613 | 2) ఆదిలాబాద్- 65 |
| 3) మహబూబ్‌నగర్- 16,818 | 3) జయశంకర్- 82 |

**పోటీ పరీక్షల ప్రత్యేకం ఎకానమీ**

**టీజీ ఐ పాస్ ద్వారా ఉపాధి కల్పన అత్యధికం, అత్యల్ప జిల్లాలు**

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1) సంగారెడ్డి- 1,46,643 | 1) ములుగు- 818 |
| 2) మేడ్చల్ మల్కాజిగిరి- 1,24,176 | 2) హైదరాబాద్- 1828 |
| 3) రంగారెడ్డి- 1,07,002 | 3) ఆదిలాబాద్- 1943 |

+ టీజీ ఐ పాస్ ద్వారా అనుమతి పొందిన పరిశ్రమల సంఖ్య- 25,224
+ టీజీ ఐ పాస్ ద్వారా మొత్తం పెట్టుబడుల సంఖ్య- 1,29,332
+ టీజీ ఐ పాస్ ద్వారా ఉపాధి పొందిన వారి సంఖ్య- 6,60,428

**టీజీ ఐ పాస్ ద్వారా తయారీ రంగం కింద స్థాపించిన పరిశ్రమలు అత్యధికం, అత్యల్ప జిల్లాలు**

**అత్యధికం**

1) మేడ్చల్ మల్కాజిగిరి- 262
2) సంగారెడ్డి- 165
3) రంగారెడ్డి- 130

**అత్యల్పం**

1) ములుగు- 5
2) హైదరాబాద్- 7
3) కుమ్రంభీం ఆసిఫాబాద్- 7

**టీజీ ఐ పాస్ ద్వారా తయారీ రంగంలో అత్యధికం, అత్యల్ప పెట్టుబడులు గల జిల్లాలు**

**అత్యధికం**

1) రంగారెడ్డి- రూ. 5155 కోట్లు
2) నల్లగొండ- రూ. 955.75 కోట్లు
3) మేడ్చల్ మల్కాజిగిరి- రూ. 832.17 కోట్లు

**అత్యల్పం**

1) ములుగు- రూ. 2.98 కోట్లు
2) కుమ్రంభీం ఆసిఫాబాద్- రూ. 3.42 కోట్లు
3) ఆదిలాబాద్- రూ. 5.86 కోట్లు

**టీజీ ఐ పాస్ ద్వారా తయారీ రంగంలో అత్యధిక, అతితక్కువ ఉపాధి పొందిన జిల్లాలు**

**అత్యధికం**

1) రంగారెడ్డి- 8857
2) మేడ్చల్ మల్కాజిగిరి- 6760
3) సంగారెడ్డి- 5109

**అతితక్కువ**

1) ములుగు- 49
2) ఆదిలాబాద్- 70
3) కుమ్రంభీ ఆసిఫాబాద్- 74

ఎ) టీజీ ఐ పాస్ ద్వారా తయారీ రంగంలో అనుమతి పొందిన పరిశ్రమల సంఖ్య- 1476
బి) టీజీ ఐ పాస్ ద్వారా తయారీ రంగంలో మొత్తం పెట్టుబడుల సేకరణ- రూ. 9850.23 కోట్లు
సి) టీజీ ఐ పాస్ ద్వారా తయారీ రంగంలో ఉపాధి పొందిన వారు- 38,598

**టీ ఐడీఈఏ (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ అడ్వాన్స్‌మెంట్)**

+ టీ ఐడీఈఏ ద్వారా పెట్టుబడుల్లో సబ్సిడీ, పావలా వడ్డీ పథకం వర్తింపు, భూమి కొనుగోలు చేసినపుడు రీయింబర్స్‌మెంట్, విద్యుత్ చార్జీలో రీయింబర్స్‌మెంట్ మొదలైన సౌకర్యాలు కల్పిస్తారు.
+ 2024-25లో (డిసెంబర్ 24 వరకు), టీ ఐడీఈఏ ద్వారా రూ. 277.62 కోట్ల విలువైన 2241 క్లెయిమ్‌లను మంజూరు చేశారు.

**టీ ప్రైడ్ (తెలంగాణ ప్రోగ్రాం ఫర్ ర్యాపిడ్ ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత్ ఎంటర్‌ప్రెన్యూర్స్)**

+ పారిశ్రామిక రంగంలో ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ వ్యవస్థాపకుల ప్రాతినిధ్యం తక్కువగా ఉండటంపై టీ ప్రైడ్ ప్రత్యేక దృష్టి సారిస్తుంది. టీ ప్రైడ్ ద్వారా ప్లాటు కేటాయింపులు, ప్రత్యక్ష నిధుల కేటాయింపులు, సబ్సిడీ ద్వారా వివిధ ప్రోత్సాహకాలను అందిస్తుంది.

**2024-25 (2024, డిసెంబర్ 24)లో టీ ప్రైడ్ కింద మంజూరైన క్లెయిమ్‌లు, మంజూరైన మొత్తం**

| నంబర్ ఆఫ్ క్లెయిమ్స్ | మంజూరైన ద్రవ్యం |
|---|---|
| ఎస్సీ 2290 | రూ. 16,403 కోట్లు |
| ఎస్టీ 4171 | రూ. 294.36 కోట్లు |
| పీహెచ్‌సీ 175 | రూ. 11.44 కోట్లు |

**వీ హబ్ (ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ హబ్)**

+ రాష్ట్రంలో మహిళ వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు, వేగవంతం చేసేందుకు ఇది నాయకత్వం వహిస్తుంది.

**విజయాలు**

+ ప్రస్తుతం వీ హబ్ కింద 7300 కు పైగా స్టార్టప్‌లు, ఎస్ఎంఈ (చిన్న, మధ్య సంస్థలు) స్థాపించినవి. ఇవి 135 మంది భాగస్వాములతో పని చేస్తున్నాయి.

**టీ హబ్ (టెక్నాలజీ హబ్)**

+ టీ హబ్ మౌలిక సదుపాయాలు, మెంటర్‌షిప్, మార్కెట్‌ను పెంపొందిస్తూ స్టార్టప్‌లకు టీ హబ్ మద్దతిస్తుంది. ఆవిష్కరణల ద్వారా కార్పొరేట్ సహకారాలను ప్రోత్సహిస్తుంది. కార్పొరేట్ కార్యక్రమాలు, ప్రపంచ భాగస్వామ్యాలను హైదరాబాద్‌ను ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా ఉంచడానికి నడిపిస్తుంది.
+ అధిక వృద్ధి చెందుతున్న స్టార్టప్‌లలో టీ ఫండ్‌తో పాటు సహ పెట్టుబడి పెట్టడానికి టీ హబ్ రూ. 10 కోట్ల నిధిని నిర్వహిస్తుంది. ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్ (ఐడీఈఎక్స్) ప్రోగ్రామ్ ద్వారా ధ్రువీకరించిన స్టార్టప్‌ల కోసం రూ. 5 కోట్ల నిధిని పర్యవేక్షిస్తుంది. రక్షణ ఆవిష్కరణలను బలోపేతం చేస్తుంది.

**మాదిరి ప్రశ్నలు**

1. వీ హబ్ అంశంలో ఏది ఒప్పు?
   ఎ. ఇది 2018లో ప్రారంభమైంది
   బి. ఇది అంబేద్కర్ యూనివర్సిటీ ప్రాంగణంలోని టీ శాట్ కార్యాలయం వద్ద ఉంది
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) ఏదీకాదు
2. టీజీ ఐ పాస్ ద్వారా మెగా ప్రాజెక్టులకు ఎన్ని రోజుల్లోపు అన్ని రకాల అనుమతులు లభిస్తాయి?
   1) పక్షం 2) వారం
   3) 10 రోజులు 4) నెల
3. తెలంగాణ రాష్ట్రంలో 2025, ఏప్రిల్ 2 నాటికి ఎన్ని వస్తువులకు భౌగోళిక గుర్తింపు లభించింది?
   1) 16 2) 17
   3) 18 4) 8
4. 2025-26లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాష్ట్రంలో రోజుకు ఎంత వేతనం చెల్లిస్తున్నారు?
   1) రూ. 306 2) రూ. 307
   3) రూ. 308 4) రూ. 309

సమాధానాలు

1-3, 2-1, 3-3, 4-2.

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకానమీ ఫ్యాకల్టీ
హైదరాబాద్
9866709280